# సూర్య

www.suryaa.com

## రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

సోమవారం 1 జూలై 2024 | పేజీలు : 8





# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 30) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మొక్కలు పెంచి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఆదివారం కార్పోరేషన్‌పరిధిలోని 7 వ డివిజన్‌లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ స్థానిక కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భవిష్యత్ తరాల మనుగడకు దోహదం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత పరిష్కారానికి కృషి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 30): ఆదివారం నాడు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల గూడ ఆర్ సి ఐ రోడ్ నందు స్థానిక ఎమ్మెల్యే వెళ్తున్న క్రమంలో పొంగుతున్న డ్రైనేజీని చూసి ఆకస్మికంగా ఆగి బాధ్యతగా వ్యవహరించి కారణాన్ని హుటా హుటిన కార్పొరేషన్ డీఈ వెంకన్న కి ఫోన్లు సంప్రదించి ఈ సమస్య ను శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయాలని ఆదేశించిన మాజీ మంత్రి నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ ఏ. భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ రేఖ లక్ష్మణ్ ముద్రాజ్,తదితరులు పాల్గొన్నారు.

### పదవులు పొందిన వారు...

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**– బీజేపీ ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దుద్దాల లక్ష్మి నారాయణ**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 30) : పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసయడం కోసం అధిష్ఠానం చేస్తున్న కృషిలో భాగంగా... తాజాగా ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా కమిటీలను నియమించింది బీజేపీ. ఆ పార్టీ ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దుద్దాల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ నియామకంలో ఉత్సా హవం తులైన పార్టీ నాయకులకు ఓబీసీ మోర్చాలోని వివిధ విభాగాల్లో నియమించారాయన. ఈ సందర్భంగా... లక్ష్మి నారాయణ మాట్లాడుతూ... పార్టీలో నూతనంగా పదవులు పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో తమ నాయకత్వంలో పార్టీని అన్ని వర్గాలలోకి తీసుకుపోవడంతో పాటు ఓబీసీ విభాగంలోని యువకులతో పార్టీ బలోపేతం చేసే విధంగా కార్యచరణ ఉండాలని సూచించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రతి ఒకరు కష్టపడి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ పథకలను అర్హుడైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణాలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీసీలో ఉన్న వివిధ కులాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ప్రతి ఒకరికి న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. మిగతా 2లో

# రైతు భరోసాపై ఏం చేద్దాం..

### ★ పథకంపై రైతుల అభిప్రాయాల సేకరణ



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 30)ః బషీరాబాద్ మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు వేదికలో రైతుల నుంచి అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అత్యధిక వ్యయంతోపాటు ప్రభుత్వంపై ఆర్థిక భారం పడటం, అనర్హులకు కూడా పెట్టుబడి సాయం అందుతుండటంతో వృథాను అరికట్టేందుకు ప్రభుత్వం రైతుబంధుపై దృష్టిసారించింది. ఈ నేపథ్యంలో ఈ పథకం అమలుపై రైతుల నుంచే అభిప్రాయాలను సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా సహకార అధికారులతో కలిసి వ్యవసాయశాఖ అధికారులు పీఏసీఎ?సల వద్ద జనరల్ బాడీ సమావేశం నిర్వహించి, సభ్యులైన రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేయనున్నారు. మిగతా 2లో



# నీట్ పేపర్ లీకేజీపై నేడే రాజ్ భవన్ ముట్టడి

### ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించిన ఏ. ఐ.వై.ఎఫ్ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 30)ః నీట్ పేపర్ లీకేజీ, అవకతవకలకు నిరసిస్తూ, జులై 1న రాజ్ భవన్ ముట్టడి నిర్వహించ నున్నామని ఏ.ఐ.వై.ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ అన్నారు. ఇందుకు సంభందించిన ప్రచార గోడ పత్రికను ఆయన ఈ.సి.ఐ.ఎల్ లోని సంఘం ఆఫీస్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, సత్య ప్రకాష్ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో మెడికల్ విద్య కోసం నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లికేజీని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ పరీక్షను దేశ వ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు రాయగా, అందులో తెలంగాణ రాష్ట్రం నుంచి 7 లక్షల మంది విద్యార్థులు రాశాన్నారు. ఈ పరీక్ష ఫలితాలు జూన్ 4న విడుదల అవుతాయని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిందనీ అయితే, అదే రోజు ఎన్నికల ఫలితాలు వెలువడగా, హుటా హూటిన నీట్ ఫలితాలను విడుదల చేసిందన్నారు. ఈ ఫలితాల్లో హర్యానాలోని ఒక పరీక్ష కేంద్రంలో 8 మందికి 720 మార్కులకు 720 రావడం అనుమానాలకు దారితీసిందన్నారు. ఒకే సెంటర్లో 8 మందికి బైకి బై మార్కులు రావడం తల్లిదండ్రులకు అనుమానం వచ్చి కోర్టును ఆశ్రయించారన్నారు. మిగతా 2లో

సూర్య
సోమవారం
1 జూలై 2024

# పెండింగ్ బిల్లుల విడుదలకై గవర్నర్‌కు సర్పంచ్‌ల ఫోరమ్ వినతి

★సర్పంచ్‌ల పదవీకాలంలో చేసిన అభివృద్ధి పనులకు పదవీకాలం ముగిసి 5 నెలలు గడుస్తున్నా పెండింగ్ బిల్లులు అందడం లేదు

★పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించినా స్పందన కరువు

★మాజీ సర్పంచ్‌ల ఇబ్బందులు రాష్ట్ర గవర్నర్‌కు నివేదించిన సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర కమిటీ, జెఏసి

★వివరాలు వెల్లడించిన సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 30): సర్పంచ్‌ల పదవీకాలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి గ్రామ పంచాయతీలకు రావాల్సిన పెండింగ్ బిల్లుల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ఉదాసీనతపై సర్పంచ్‌ల ఫోరమ్ జాయింట్ యాక్షన్‌కమిటి అధ్యక్షులుతో కలిసి ఆదివారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌ను కలిసి విన్నపించినట్లు సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి తెలంగాణ రాష్ట్రంలో 2019 సంవత్సరం నుండి 2024 ఫిబ్రవరి మధ్యకాలంలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్రవ్యాప్తంగా అప్పటి ప్రభుత్వ సూచనలు, ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలలో వీధిలైట్ల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామం, మనఊరు – మనబడి, పల్లెప్రగతి, మిషన్ భగీరథ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో చేపట్టి తెలంగాణ గ్రామ పంచాయతీలను దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో సర్పంచ్‌లు కీలకభూమిక పోశించినట్లు, అదేవిధంగా పారిశుధ్య నిర్వహణలో ప్రజలు, పంచాయతీ సిబ్బందితో మమేకమై గ్రామాలను ఆరోగ్యవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందని గవర్నర్‌కు వివరించడం జరిగిందని లక్ష్మీనర్సింహ్మారెడ్డి తెలిపారు. గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నుంచి సరైన సమయంలో నిధులు అందకపోయినా సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయాలి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో సొంత డబ్బులతో పాటు ప్రైవేటు వడ్డీవ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, మా పదవికాలం ముగిసి నెలలు గడుస్తున్నా నేటికి సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు అందక 12,769 గ్రామపంచాయతీ సర్పంచులు ఆందోళనకు గురవుతున్నట్లు గవర్నర్‌తో పేర్కొన్నట్లు చెప్పారు. అంతేగాకుండ గతంలో పలువురు సర్పంచ్‌లు గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు చేసి సకాలంలో బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇట్టి విషయమై అధికారులకు,ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా ఫలితం శూన్యంగా ఉందని గవర్నర్ తో వెల్లడించినట్లు లక్ష్మీనర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచుల పెండింగ్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరగా తమ వినతిపై ఆయన సానుకూలంగా స్పందించి గ్రామపంచాయతీలలో పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేసే విధంగా ప్రభుత్వానికి సిఫారస్ చేస్తానని హామి ఇచ్చినట్లు సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నర్సింహ్మారెడ్డి వివరించారు. అనంతరం గవర్నర్‌ను మార్యదపూర్వకంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. గవర్నర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినవారిలో జెఏసి అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రతినిధులు సుభాష్,అరుట్ల లక్ష్మీ ప్రసన్న రెడ్డి, గణేష్, రాజేందర్, సముద్రాల రమేష్, తదితరులు ఉన్నట్లు లక్ష్మీనర్సింహ్మారెడ్డి వివరించారు.

# రైతుబంధు భరోస పై.. రైతులతో ప్రజాభిప్రాయ సేకరణ

▶▶ మేడ్చల్ డిసిఓ లింగంచారి ▶▶ 10 ఎకరాల భూమి ఉన్న రైతులకి రైతుబంధు ఇవ్వాలి

▶▶ అసైన్మెంట్ భూములకు పట్టాలు ఇవ్వరా? ▶▶ కౌల్దారులకు భరోసా ఏది.. ఎంపీపీ సుకన్య డిమాండ్

▶▶ అర్హులైన రైతులందరికీ రైతుబంధు ఇవ్వండి ▶▶ పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి



యాచారం మేజర్ న్యూస్ (జూన్ 30): యాచారం ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం యాచారం పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి అధ్యక్షతనతో రైతు వేదిక కార్యాలయంలో సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథలుగా. యాచారం ఎంపీపీ సుకన్య, జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, మేడ్చల్ డి సి ఓ లింగా చారి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు యాచారం మండలంలో రైతుబంధు భరోస పై రైతులతో ప్రజాభిప్రాయం సేకరించారు. గత ప్రభుత్వం వందల ఎకరాల ఉన్న రైతులందరికీ రైతుబంధు ఇచ్చినట్లు గుర్తు చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన రైతులకు రైతుబంధు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. 10 ఎకరాలు భూమి ఉన్న రైతులకు రైతుబంధు ఇవ్వాలని ,రైతులు ప్రజాభిప్రాయ సేకరణలో అభిప్రాయాలు తెలిపారు. కొంతమంది రైతులకు ఇప్పటివరకు రైతుబంధు పథకం రాక ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. రైతులకు ఎన్ని ఎకరాల భూములున్న, అందరికీ ఒకే న్యాయం జరగాలని రైతులు డిమాండ్ చేశారు.

కౌల్దారులకు రైతుబంధు ఇవ్వాలి

అసైన్మెంట్ భూములు, పట్టాకాలంలో ఎక్కించాలని ఎంపీపీ సుకన్య డిమాండ్ ?యాచారంలో రైతుబంధు సమావేశంలో ఆమె మాట్లాడుతూ... రైతుబంధు గత ప్రభుత్వం ఎలా ఇచ్చిందో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతులకు 500 బోనస్, మరియు కౌల్దారులకు రైతు బంధు పై వాగ్దానం ఏమైందని ముఖ్యమంత్రిని ఆమె ప్రశ్నించారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రైతుల పేరు చెప్పుకొని ప్రభుత్వాలు గడుపుతున్నాయి తప్ప రైతులకు అన్యాయం జరుగుతుందని ఏ ఒక్కరు కూడా ఆలోచించడం లేదు. ధరణిలో అసైన్మెంట్ భూములు ఆన్లైన్లో ఎక్కించి అర్హులైన రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. యాచారం పి ఎస్ ఎస్ చైర్మన్ మాట్లాడుతూ.. అర్హులైన రైతులందరికీ 10 ఎకరాలకు మించకుండా రైతుబంధు ఇవ్వడం, రాష్ట్ర ప్రభుత్వం రైతులతో ప్రజాభిప్రాయం తీసుకోవడం మంచి కార్యక్రమం అని ఆయన తెలియజేశారు. కానీ ఎస్సీ ,ఎస్టీ ,బీసీలకు అసైన్మెంట్ భూములు ఉన్నవారికి రైతుబంధు రాకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పట్టాలు ఇచ్చే కార్యక్రమం మొదలుపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ యాదయ్య, ఎంపిటిసి ఇస్రాత్ బేగం, డైరెక్టర్లు మాధవి, స్వరూప, గొరిగే ఐలయ్య, మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ సరస్వతి, సీఈఓ నాగరాజ్, క్యాషియర్ మహేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై ఏం చేద్దాం..



**మొదటిపేజీ తరువాయి...**

ఎంత మేరకు రైతు భరోసా ఇవ్వాలి

రైతు నర్సిరెడ్డి, గత ప్రభుత్వం 10,000 సహాయం అందిస్తున్న నేపథ్యంలో ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడతలు కలిపి 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలి తక్షణమే,

ఎన్ని ఎకరాలకు ఇవ్వాలి..?

కంసాన్పల్లి వెంకటరెడ్డి రైతు, రైతు సాగు ఎంత మేరకు చేశారో అంతవరకు రైతు భరోసా పథకం అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి,

సాగు చేసే భూ ములకే ఇవ్వాలా..?

రైతు మాణిక్ రెడ్డి, రైతు సాగు చేసే భూమికి మాత్రమే రైతు భరోసా పథకం అనేది పంట పండించి సాగు చేసి రైతులకు కౌలు రైతులకు పట్టదు రైతులకు రైతు భరోసా అందే విధంగా ప్రభుత్వం చూసుకోవాలి అని ప్రశ్నించి రైతుల అభిప్రాయాలు.

జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్

పీఏసీఎ సల వద్ద జనరల్ బాడీ సమావేశాలు నిర్వహిస్తాం. సొసైటీల్లో రిజిస్టర్ అయిన సభ్యుల ద్వారా సలహాలు, సూచనలు తీసుకుంటాం. రైతుల అభిప్రాయాలను మినిట్స్ రూ పంలో నమోదు చేయడంతోపాటు, వారు ఇచ్చిన సమాచారాన్ని,సలహాలను ఏరోజుకు ఆరోజు ప్రభుత్వానికి నివేది స్తాం. రైతుబంధు సాయం పారదర్శకంగా అర్హులైన రైతులందరికీ అందించేందుకు ప్రభుత్వం ఈ ఆదేశాలను జారీ చేసింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, డైరెక్టర్లు రంగారెడ్డి, గోపాల్, గోపాల్ రెడ్డి, అశోక్ గౌతం, రైతులు మాణిక్ రెడ్డి, నర్సిరెడ్డి శిహర్షవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, సిఓబందప్ప, క్యాషియర్ ఫారూఖ్, స్టాఫ్ అసిస్టెంట్ రాజశేఖర్,తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## పదవులు పొందిన వారు...

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** నూతనంగా నియమించిన కమిటీ వివరాలు

ఓబీసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు : పసునూరి, బిక్షపతి చారి, ఆగేటి సత్తయ్య, కసోజ్ విష్ణుమూర్తి, కమ్మరి శ్రీనివాసచారి, జంగమయ్య గౌడ్, మాధురి, మాన్నయ్య, విక్కరి వేణు గౌడ్, నాన్నవాళ్ల కుమార్.

ప్రధాన కార్యదర్శిలు : అత్తపూర్ శ్రీనివాస్ గౌడ్, తలగామ అంజయ్య.

కార్యదర్శిలు : వందన, ప్రభాకర్ గౌడ్, దుర్గపురం కుమార్, రాజు, భాస్కర్ గౌడ్, రవి యాదవ్, కృష్ణ గౌడ్, శ్రీనివాస్.

కోశాధికారి : కొమరి నర్సింహ్మాను నియమించిన అధ్యక్షులు... అసెంబ్లీ కన్వీనర్లుగా కార్యవర్గ సభ్యులుగా సైతం పలువురిని నియమించారు.

# నీట్ పేపర్ లీకేజీ పై నేడే రాజ్ భవన్ ముట్టడి

**మొదటిపేజీ తరువాయి...**ఆ తర్వాత ప్రాథమిక విచారణలో 30 లక్షలకు పేపర్ కొనుగోలు జరిగిందని తేలిందని, దానికి ఆధారాలు కూడా విచారణలో బయటపడటంతో పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. దేశమంతా నీట్ పరీక్ష వ్యవహారంపై తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేస్తుంటే ప్రధాని నరేంద్ర మోడీ స్పందించక పోవటం శోచనీయమన్నారు. దీనిపై, ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు బహిరంగ క్షమపణ చెప్పాలని సత్య ప్రకాష్ డిమాండ్ చేశారు.కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేపర్ లీకేజికి బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలన్నారు. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలన్నారు.జూన్ 29న రాష్ట్ర గవర్నర్ ను కలిసేందుకు యువజన, విద్యార్థి సంఘాల రాష్ట్ర బాధ్యులు అపాయింట్మెంట్ కోరినా నిరాకరించటంతో జులై 1న, రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సత్య ప్రకాష్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్ నేతలు గిరిబాబు, శేఖర్, స్వప్న, వెంకట్, శ్రీను, ఆనంద్, వినోద్ లు పాల్గొన్నారు.

# ఓనస్ ఆస్పత్రిలో సరికొత్త విభాగం ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నగరంలోని చంపాపేట ప్రాంత వాసులకు అత్యున్నత స్థాయి గుండె వైద్య చికిత్సలు అందించేందుకు ఓనస్ రోబోటిక్, కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో కొత్తగా అత్యాధునిక కార్డియాలజీ విభాగాన్ని ఆదివారం ప్రారంభించారు. తెలంగాణ ప్రణాళికా మండలి వైస్ చైర్మన్ చిన్నారెడ్డి చేతుల మీదుగా ఈ విభాగం ప్రారంభమైంది. కార్యక్రమంలో తెలంగాణ పర్యాటకాభివృాఎద్ధి సంస్థ ఎండీ ఎన్.ప్రకాష్ రెడ్డి ఐపీఎస్, యాకుత్పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్, మలక్పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృాఎష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆస్పత్రి వ్యవస్థాపకుడు, ఎండీ లో బాలరాజు నాయుడు మాట్లాడుతూ, ఈ విభాగం లో అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉంది. అత్యంత నైపుణ్యం కలిగిన కార్డియాలజిస్టులు, నర్సులు, టెక్నీషియన్ల బృందం తో ఇక్కడ అత్యుత్తమ స్థాయి చికిత్సలను రోగులకు అందిస్తారు.

# ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రతిదాడులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 30) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌ల మధ్య ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరింది. ఒకరిపై ఒకరు ప్రతిదాడు లు చేసుకు ంటూ తమ ఆధిపత్యాన్ని కాపాడు కునేందుకు ప్రయత్నిస్తు న్నారు. ఆదివారం కార్పో రేషన్ పరిధిలోని పీ అండ్ టీ కాలనీలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి స్థానిక మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ హాజరు కాగా, మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ తన వర్గీయులతో కలిసి పాల్గొన్నారు. ఈ క్రమంలో మొక్కలు నాటి ఫోటోలు దిగే సమయంలో మేయర్, మాజీ మేయర్ల మధ్య వివాదం తలెత్తింది. ఒకరిపై ఒకరు దూషణలు చేసుకోవడంతో వివాదం కాస్త తారాస్థాయికి చేరింది. ఈ వివాదంలో ఒకటవ వార్డు కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, ఐదవ వార్డు కార్పొరేటర్ షాపురం శ్రీనాథ్‌రెడ్డిలు పాల్గొని ఇరువురిని సముదాయించే సమయంలో వారిపై కూడా దాడులకు తెగబడ్డారు. ఏకంగా ఒకటవ వార్డు కార్పొరేటర్‌పై దాడి చేసి అతని చొక్కాను సైతం చింపి కులం పేరుతో ధూషించారని ఆయన తెలిపారు. ఐదవ వార్డు కార్పొరేటర్ మోహంపై పిడిగుద్దులు గుద్దడంతో అతని మొహం రక్తసిక్తమైంది. ఇలా ఊహించని పరిణామం చోటుచేసుకోవడంతో అసలు ఏం జరుగుతుందో అని ఆలోచించేలోపే ఇదంతా ఎమ్మెల్యే సమక్షంలో జరిగినా ఎమ్మెల్యే నోరు మెదప కపోవ దం గమనార్హం. ఈ సందర్భంగా ఒకటవ వార్డు కార్పొరేటర్ మాట్లాడు తూ.. తనపై అకారణంగా దాడి చేసి కులం పేరుతో ధూషించడం పట్ల వాపోయారు. వివాదం చోటుచేసుకున్న సమయంలో తాను అక్కడ ఉన్నందుకు ఎమ్మెల్యే అనుచ రులు తనపై దాడి చేయడంతో పాటు విచక్షణ రహితంగా పిడిగుద్దులు గుద్దారని, తనతో పాటు ఐదవ వార్డు కార్పొరేటర్‌పై దాడి చేశారని అన్నారు. ప్రస్తుత మేయర్‌కు తాము మద్దతు ఇచ్చామన్న అక్కస్సుతో మాజీ మేయర్ వర్గీయులు తమపై దాడికి పాల్పడ్డారని అన్నారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. అనంతరం ఒకరిపై ఒకరు రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో ఫిర్యాదు చేసుకున్నారు.

# చెరువు బఫర్ జోన్ లో స్మశాన వాటిక నిర్మాణం

- బఫర్ జోన్ లో చేపట్టిన స్మశాన వాటిక నిర్మాణ పనులను కూల్చి వేస్తాం.
- స్పష్టం చేసిన ఇరిగేషన్ డిఈ శ్రీనివాస్



కీసర, మేజర్ న్యూస్, ( జూన్ 30 ): దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని నాసిమ్ చెరువు బఫర్ జోన్ లో స్మశాన వాటిక నిర్మాణ పనులు చేపడుతున్నారని ఇరిగేషన్ డిఈ పి. శ్రీనివాస్ పేర్కొన్నారు. చెరువు ప్రాంగణంలో చేపడుతున్న నిర్మాణాలను కూల్చివేస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు కీసర మండల తహసిల్దార్, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్లకు లేఖ రాశారు. చెరువు ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణాలపై ఇరిగేషన్ అధికారులకు పలువురు ఫిర్యాదు చేయడంతో నీటిపారుదల శాఖ డిఈ శ్రీనివాస్, ఏఈ ప్రశాంత్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ కిషోర్ సంఘటన స్థలాన్ని సందర్శించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. ప్రస్తుతం స్మశాన వాటిక నిర్మిస్తున్న స్థలం పూర్తిగా బఫర్ జోన్ లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్తర్వుల కాపీలను దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్, కీసర తహసిల్దార్, కీసర ఆర్డీవో, జిల్లా కలెక్టర్లకు సమర్పించినట్లు నీటిపారుదల శాఖ డిఈ శ్రీనివాస్ తెలిపారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం చెరువు ప్రాంగణంలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్ట వద్దని సూచించారు. కీసర రెవెన్యూ, నీటి పారుదల శాఖ, పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నాసిక్ చెరువులోని బఫర్ జోన్ లో చేపట్టిన స్మశాన వాటిక నిర్మాణాలను తొలగిస్తామని అన్నారు. బఫర్ జోన్, ఎఫ్ టీఎల్ లో వేసిన నిర్మాణ వ్యర్థాలతో పూడ్చి వేస్తున్న విషయాన్ని వారు గమనించారు. చెరువు ప్రాంగణంలో నిర్మాణ వ్యర్థాలను తక్షణమే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఇప్పటికే నాసిక్ చెరువులో జరుగుతున్న అక్రమ స్మశాన వాటిక నిర్మాణ పనులను నిలిపివేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించిన విషయం విధితమే. చెరువు ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల వైపు ఆసక్తి చూపాలి

- పల్లవి మోడల్ స్కూల్ చైర్మన్ మల్కా కొమురయ్య
- అంతర్జాతీయ క్రికెట్ పోటీలలో (అండర్- 16) పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థుల విజయం
- క్రీడాకారులకి ప్రతిభ నైపుణ్యం ఎంతో అవసరం

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 30): విద్యార్థులు విద్యతో పాటు క్రీడల వైపు ఆసక్తి చూపాలని పల్లవి మోడల్ స్కూల్ చైర్మన్ మల్కకొమురయ్య అన్నారు. ఈ మేరకు పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్ విద్యార్థులు. ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగిన అండర్ - 16 అంతర్జాతీయ క్రికెట్ పోటీలలో పల్లవి స్కూల్ నుండి పదిమంది విద్యార్థులు భారతదేశం తరపున పోటీలలో పాల్గొన్నారు. నేపాల్ మరియు భారత్ లకు నిర్వహించిన పోటీలలో పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్ విద్యార్థులు మొదటి స్థానంలో విజయం సాధించి స్వర్ణ పథకాలను గెలుచుకున్నారు. కోచ్ టి. సురేష్, పదవ తరగతి విద్యార్థి ఆదిత్య, 9వ తరగతి విద్యార్థి వరుణ్ నాయకత్వంలో జట్టు సభ్యుల సహాయంతో ఆటలోని నేర్పరితనాన్ని, మెలకువలను ఉపయోగించి గెలుపును సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మల్కాకొమురయ్య, సి ఈ ఓ మల్కా యశస్వి డైరెక్టర్ సుశీల్ కుమార్, ప్రిన్సిపల్ శ్రీమతి తనూజ చిన్నారులకు అభినందనలు తెలియజేశారు. ఇలాగే మరిన్ని పోటీలలో విజయాలను సాధిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇంతటి గొప్ప అవకాశాన్ని కలిగించిన పాఠశాల యాజమాన్యం వారికి తల్లిదండ్రులుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

PALLAVI MODEL SCHOOL
Estd. 1994

PALLAVI MODEL SCHOOL
BODUPPAL



క్రికెట్ పోటీలలో విజయం సాధించిన పల్లవి విద్యార్థులు

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 30): పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా బడుగు,బలహీన వర్గాలకు హక్కులు కల్పించి,వారి అభ్యున్నతికి బాటలు వేసిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకటరమణ, వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఎం వెంకటయ్య, కడుమూరు ఆనందం, కర్రే భరత్ కుమార్, ఎంఈఓ హరిచంద్ర, కుల్కచర్ల పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, గోవింద నాయక్,రాథోడ్ శ్రీనివాస్ నాయక్, పెంటన్న, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులుమాలి విజయ్ కుమార్ రెడ్డి, హెచ్ సత్తయ్య,సాలేటు వెంకట్, బోర్ కృష్ణయ్య,బ్రాహ్మణపల్లిఅంబేద్కర్ యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వార్ధ రాజకీయాల కోసం ప్రజలను వేదించడం సరికాదు

- సర్వే నం-1 ప్లాటు యజమానుల ఆందోళన ఆందోళన



వ్యక్తం చేస్తున్న ఫ్లాట్ యజమానులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 30): పీర్జాదిగూడ కార్పొరేషన్ సాలార్ జంగ్ కంచ సాయిఐశ్వర్య సర్వే నం-1 ప్లాటు యజమానులు ఆదివారం ఆందోళనకు దిగారు. చట్ట పరంగ అన్ని ప్రభుత్వ నిర్మాణ అనుమతులు పొంది నిర్మాణాలు చేస్తుంటే కొంతమంది తమ స్వార్ధ రాజకీయాల కోసం రెవెన్యూ యంత్రాంగాన్ని తమపై ఉసిగొలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత అధికార కాంగ్రెస్ ప్రభుత్వంలో సబ్ రిజిస్టర్, రెవెన్యూ, మున్సిపల్ నిబంధనల ప్రకారం గృహ నిర్మాణ అనుమతులు పోంది న్యాయంగా ఇల్లు కట్టుకుంటుంటే తాజాగా రెవెన్యూ అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని వారు తీవ్రంగా ఖండించారు... సర్వే నంబర్ -1 లో సీలింగ్ స్థలాన్ని గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని. మరోవైపు మేయర్ అవిశ్వాసం పేరుతో తమలాంటి సామాన్య, మద్యతరగతి ప్రజలను మానసికంగా ఇబ్బందులకు గురుచేయడం రాజకీయ నాయకులకు సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాటు ఓనర్లు సీలోజు సాగర్, మేకస్వామి,సుధాకర్, మోహన్ రెడ్డి, పద్మారెడ్డి,మల్లేష్,రంజిత్, రజనీకాంత్, రాములు తదితరులు ఉన్నారు.

# ఎస్‌జీటీ ఖాళీలను బదిలీలకు చూపించాలి

- యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకుల డిమాండ్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూన్ 30): ఎస్‌జీటీ తత్సమాన కెటగిరీ ఉపాధ్యాయుల బదిలీలకు పోస్టులను బ్లాక్ చేసి అప్రకటిత రేషనలైజేషన్ చేయడం సరైంది కాదని యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గౌరారం గోపాల్, నరేందర్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో ఖండించారు. రేషనలైజేషన్ పై విధానపరమైన నిర్ణయం తీసుకోకుండా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు పోస్టులను బ్లాక్ చేసిన విద్యాశాఖ అవసరమైన పాఠశాలలకు అదనపు పోస్టులను మాత్రం కేటాయించడం లేదని ఆరోపించారు. బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లో లేని హేతుబద్ధీకరణను మధ్యలో చొప్పించి కేవలం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మాత్రమే అమలు చేయడం గందరగోళానికి గురి చేస్తుందన్నారు. కోర్టు కేసులను బూచిగా చూపి వేల సంఖ్యలో ఉండే ఎస్‌జీటీలకు ఆప్షన్ గడువును ఒక్క రోజే ఇచ్చి హడవుడిగా ముగించాలని చూడటం సరైంది కాదన్నారు. పాలకుల అస్తవ్యస్త విధానాల కారణంగా రాష్ట్రంలో దశాబ్ద కాలంగా పాఠశాల విద్య పతనావస్థకు చేరువైందని ఆరోపించారు. అవే విధానాలను కొనసాగిస్తే ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, పొరపాట్లను సవరించి పారదర్శకంగా వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

# విద్యుత్ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే కుట్ర మానుకోవాలి

## జల్‌పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 30):తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే కుట్ర మానుకోవాలని జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ అన్నారు. ఒక్క ఓల్డ్ సిటీలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుంటున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇది రాష్ట్ర మంతట కూడా ప్రైవేట్ వ్యక్తుల చేతికి విద్యుత్ సంస్థలను అప్పజెప్పడానికి తొలి అడుగని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రైవేట్ ఫైనాన్స్ గానీ మరీ ఇతర ప్రైవేట్ కంపెనీలకు గాని బాకీ పడితే ఏరకంగా దౌర్జన్యాలు చేసి వసూలు చేస్తున్నారో ఇండ్ల మీద పడి బెదిరించి వారి వస్తువులను గుంజుకున్నా సంఘటనలు కూడా మనం చూస్తున్నామన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్తు వినియోగదారులకు కూడా ఇదే పరిస్థితి రాబోతున్నది ఈ ప్రభుత్వం ఒక రకంగా విద్యుత్ పై ఇస్తున్న సబ్సిడీని వదిలించుకోవడానికి చేస్తున్న ప్రయత్నం లక్షల కోట్ల రూపాయల ప్రజల ఆస్తిని ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ద్రోహం చేస్తున్నదన్నారు. ఓల్డ్ సిటీలో 45 శాతం మాత్రమే విద్యుత్ బిల్లులు వసూలు అవుతున్నాయి. అందుకే ప్రైవేటు కంపెనీలకు విద్యుత్ బిల్లులు వసూలు చేసే బాధ్యత అప్పగిస్తున్నామని చెప్తున్నా మాటలు పూర్తిగా అవాస్తవమని, గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓల్డ్ సిటీ తో సహా తెలంగాణ రాష్ట్రంలో 98% బిల్లులు వసూలు అయినవని,45 శాతం బిల్లులు వసూలు చేయడం అనేది ఎక్కడ కూడా జరగలేదన్నారు. ఈ రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులందరూ కూడా గత పది సంవత్సరాలలో సమయానికి విద్యుత్తు బిల్లులు చెల్లించినారు. కొన్ని సర్కిల్లో నాలుగు,ఐదు శాతం తక్కువ వసూలు కావచ్చు కానీ 65% కరెంటు బిల్లులు వసూలు కావడం లేదనేది పూర్తిగా అవాస్తవమాన్నారు. ఇది ఓల్డ్ సిటీ ప్రజలను అవమానించడమేనని,ఓల్డ్ సిటీలో ప్రజలు కరెంటు బిల్లులు కట్టడం లేదని ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం పరోక్షంగా ఓల్డ్ సిటీ ప్రజలను విద్యుత్ దొంగలుగా భావించడమే అవుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు బిల్లులు వసూలు చేసే బాధ్యత ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పితే ప్రజలు తీవ్రమైన కష్టాలను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వస్తాయాన్నారు. దీన్ని తెలంగాణ ప్రజలు ఏకపక్షంగా తిరస్కరించాలి. బిఆర్ఎస్ పార్టీ తరపున మేము దీన్ని అంగీకరించబోమని జల్ పల్లి మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్ తెలియజేశారు.

# మీర్పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా సింగం రాజ్ పటేల్ ఎన్నిక

బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 30 ): మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి పార్టీ ఉపాధ్యక్షుడు గా నంది హిల్స్ కు చెందిన సింగం రాజు పటేల్ ను ఎన్నికయ్యారు. వారికి నియామక పత్రం మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా సింగం రాజు పటేల్ మాట్లాడుతూ.... భారత రాష్ట్ర సమితి పార్టీ బలోపేతనానికి కృషి చేస్తానని అన్నారు. నా నియమకానికి సహకరించిన బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత, ఎస్టి సెల్ అధ్యక్షులు హమునాయక్,9వ డివిజన్ ప్రెసిడెంట్ రామిడి నర్సి రెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు జమాల్పూర్ బల్ రాజ్, పంతంగి మాధవి శ్రీనివాస రావు, సూర్య నారాయణ, జుట్టు శ్రీశైలం, మల్లేష్ ,ఎల్ నర్సిరెడ్డి, మోనా చారి కాలనీ ప్రతినిధులు నంది హిల్స్ ఫేస్ 1 అధ్యక్షుడు చల్లా సురేందర్ రెడ్డి, నంది హిల్స్ ఫేస్ 2 అధ్యక్షుడు గీర



మోని సిద్ధప్ప, ఫేస్ 1 సెక్రటరీ కృష్ణా రెడ్డి, ఫేస్ 2 సెక్రటరీ యాదగిరి రెడ్డి, శశాంక్ రెడ్డి, వెంకట్ రాము రెడ్డి , అంతయ్య, లింగారెడ్డి, అర్జున్ రావు, రంగారావు, నగేష్, నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు, విధులు కేటాయించకుంటే నిరర్ధకంగా ఎంపిటిసి స్థానాలు

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల హాయంలో ఎంపిటిసిలకు ప్రత్యేక నిధులు, విధులు
- తెలంగాణ రాష్ట్రంలో నిధుల మాట అటుంచి జి.పిలలో కనీస గౌరవానికి నోచుకోవడం లేదు
- గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఉత్సవ విగ్రహాలుగా మారిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు
- రాజ్యాంగ సవరణ చట్టంలో ఆర్టికల్ 243 జి.11వ షెడ్యూల్‌లో పేర్కొన్న 29 అంశాలను వెంటనే బదిలీ చేయాలి
- ఎంపిటిసిలకు నిధులు, విధులు కేటాయించకపోతే ప్రభుత్వం స్థానిక సంస్థలను రద్దుచేయాలి
- మాడ్గుల ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్



మండల కోఆప్షన్ సభ్యుడితో కలిసి ఎంపిటిసిల సమస్యలు వివరిస్తున్న కొత్త పాండుగౌడ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 30):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల హాయంలో ప్రతి ఎంపిటిసికి ప్రత్యేక నిధులు కేటాయించబడి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం దక్కేదని, గడిచిన పదేండ్ల తెలంగాణ ప్రభుత్వం హాయంలో ఎంపిటిసిలకు ఎలాంటి నిధులు కేటాయించకపోగా గ్రామపంచాయతిలలో కనీస గౌరవానికి నోచుకోలేదని మాడ్గుల ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌ల మాధిరిగానే ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలచేత ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోబడ్డ ఎంపిటిసిలకు ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంతో యేటా నామమాత్రపు మండల పరిషత్ సాధారణ నిధులతో గ్రామాలలో అనుకున్న అభివృద్ధి పనులు చేపట్టలేక ఎంపిటిసిలు తీవ్ర మనస్థాపానికి గురయ్యారని ఆయన పేర్కొన్నారు. 2024 జూలైలో ఎంపిటిసిల పదవీకాలం ముగుస్తున్న తరుణంలో ఆదివారం మాడ్గుల మండల కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డితో కలిసి ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మండల పరిషత్‌లకు రావాల్సిన కోట్ల రూపాయల బకాయి నిధులను విడుదల చేయకుండ పదేండ్ల కాలంగా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసినట్లు విమర్శించారు. గత ప్రభుత్వం ఎంపిటిసిలకు నిధులు, విధులు కల్పించకపోవడంతో ప్రజల మౌళికవసతులైన త్రాగునీరు, రోడ్లు, శానిటేషన్, విద్యుత్తు వంటి కనీస సౌకర్యాలను కల్పించలేక, ఓట్లువేసి గెలిపించిన ప్రజలకు ముఖం చూపలేనిస్థితిలో ఎంపిటిసిలు మనోవేదనకు గురైనట్లు ఆయన దుయ్యబట్టారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని తెలంగాణ ప్రభుత్వం ఎంపిటిసిల సమస్యలపై సమగ్ర పరిశీలన చేసి 73వ రాజ్యంగ సవరణ చట్టంలో ఆర్టికల్ 243 జి. 11వ షెడ్యూల్ లో పేర్కొన్న 29అంశములను వెంటనే బదిలీ చేయాలని, చట్టబద్దంగా న్యాయబద్దంగా రాజ్యాంగ బద్ధంగా ఎంపిటిసిలకు దక్కాల్సిన బాధ్యతలను, హక్కులను అధికారాలను వెంటనే బదలాయించాలని, లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలు, ఎంపిటిసి వ్యవస్థను రద్దుచేయాలని ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్ విజ్ఞప్తి చేశారు.

# స్వచ్ఛతకు స్వచ్ఛందంగా కదిలిన ప్రజలు

## – బీజేఎంసీలో పరిశుభ్రతకు నడుం బిగించిన పలు కాలనీలవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 30) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పలు కాలనీవాసులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బైరాగిగూడ నుంచి నార్సింగికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెదారాలను తొలగించారు. ఈ రోడ్డు మార్గంలో విపరీతమైన చెత్త చెదారాలతో నిండిపోయి వికారంగా ఉండేది. ఈ రోడ్డు మార్గాన్ని శుభ్రపరచడానికి సోషల్ మీడియాలో కాలనీవాసులు పిలుపునివ్వడంతో ఆదివారం బైరాగిగూడ, గంధంగూడ పరిసర కాలనీవాసులు చెత్తా చెదారాలను ఏరివేయడానికి ఒక ఉద్యమంలా భారీ సంఖ్యలో పాల్గొని శుభ్రం చేశారు. అలా అందరూ కలిసి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాలను తొలగించడంతో వారిని పలువురు ప్రశంసించారు.

# సిపిఎం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి

- పార్టీ కార్యకర్తలు , నాయకులు సమిష్టిగా పని చేయాలి
- శిక్షణ శిబిరంలో.. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ



యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 30): యాచారం మండల పరిధిలో తమ్మలోని గూడ, సమీపంలో సత్యనారాయణ ఫంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ, సిపిఎం నాయకులు రాములు, సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ... యాచారం మండలంలో సిపిఎం పార్టీని పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని సూచించారు, నిత్యం ప్రజలలో ఉండి, ప్రజా సమస్యల పైన దృష్టి సారించాలని సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలలో కమ్యూనిస్టులు నిరంతరం లేకపోవడమే ప్రజలలో ఆదరణ కరువైందని పార్టీ సభ్యులు నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి మధుసూదన్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శులు ఆలంపల్లి నరసింహ, సిహెచ్ జంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు బి సామిల్, పి అంజయ్య, యాచారం మండల కమిటీ సభ్యులు పి బ్రహ్మయ్య ఆలంపల్లి జంగయ్య, చందు నాయక్, కావలి జగన్ ,ఏ మల్లేష్, ఫిరాటీ వెంకటయ్య ,ఎంజే వినోద్ , మాజీ వైస్ ఎంపీపీ శ్రీమన్నారాయణ, తావు నాయక్ ,ఉడుతల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువ - రైతుకు తీవ్ర గాయాలు



కేశంపేట్, మేజర్ న్యూస్ (జూన్ 29):వ్యవసాయ పొలంలో ట్రాన్స్ ఫార్మర్ సరి చేస్తుండగా ఒకసారిగా విద్యుత్ షాక్ తగలడంతో తీవ్ర గాయాలైన సంఘటన శనివారం మధ్యాహ్నం మండల పరిధిలోని బొదునంపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన క్యామ సాయి కుమార్ (24) వ్యవసాయ పొలంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ గత రెండు రోజుల నుండి విద్యుత్తు రావడం లేదని చౌల్లపల్లి ఫీడర్ పరిధిలో సాయంత్రం వరకు చెట్లు కొడుతున్నరానీ తెలుసుకొని ట్రాన్స్ ఫార్మర్ సరి చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్తు వచ్చిందని ప్రత్యక్ష సాక్షులు చెప్తున్నారు. బాధితుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# పడకేసిన పంచాయతీ పాలన

● నిధులు మంజూర్ కాక భారంగా మారిన పంచాయతీల పాలన




ఖాజాఅహ్మద్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 30): సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తి కావడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారుల పాలనకు శ్రీకారం చుట్టింది. కొడంగల్ మండలంలో మొత్తం 26 గ్రామ పంచాయతీలు ఉండగా పెద్ద గ్రామ పంచాయతీలకు మండల స్థాయి అధికారులు, చిన్న పంచాయతీలకు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో ప్రత్యేకాధికారులను నియమించారు. పంచాయతీల నిర్వాహణ చూసుకోవాల్సిన అధికారులు చుట్టపు చూపుగా వచ్చి వెళ్లడంతో పాలన సక్రమంగా కొనసాగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగా పంచాయతీ కార్యకలపాల భారం అంతా పంచాయతీ కార్యదర్శులపై పడింది. ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైనప్పటి నుంచి గ్రామాల్లో సమస్యలు ఎక్కడిక్కడే తిష్ట వేస్తున్నాయే ఆరోపణలు వెలువడుతున్నాయి. ప్రత్యేకాధికారులు సర్పంచ్‌ల నుంచి బాధ్యతలు స్వీకరించడంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపం కారణంగా పంచాయతీ పాలన గాడి తప్పిందని చెప్పవచ్చును. ఇందుకు తోడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పంచాయతీల నిర్వాహణ కోసం నిధులు రావాల్సి ఉండగా నేటికీ విడుదల కాకపోవడంతో పంచాయతీ పాలనను కార్యదర్శులు పర్యవేక్షించాల్సిన దుస్థితి నెలకొంది. పరిపాలన భారంగా మారడంతో పాటు అధికారుల వత్తిడి పెరుగుతుంది. కార్యదర్శులకు తప్పని ఇబ్బందులు ఓ వైపు ప్రజా సమస్యలు, మరో వైపు అధికారుల వత్తిడితో పంచాయతీ కార్యదర్శులు మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే పలువురు పంచాయతీ కార్యదర్శులు వారి బాధలు చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. కార్యదర్శులకు వచ్చే వేతనాలతో పంచాయతీ పాలనకు ఖర్చు పెట్టడంతో కుటుంబ పోషణ భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగంపై ఆధారపడి జీవిస్తున్న తమ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వాపోతున్నారు. పంచాయతీ ఎన్నికలు జరిగే వరకు ఈ భారం ఎలా మోయాలో కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ఎన్నికలపై నిర్ణయం తీసుకోవడంతో పాటు నిధులు విడుదల చేయాలని పంచాయతీ కార్యదర్శులు కోరుతున్నారు.



దర్మాపూర్‌లో సైడ్ డ్రైనేజీ లేక రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం పడుతుంది. ఏ చిన్న సమావేశాలు నిర్వహించాలన్నా ఖర్చును కార్యదర్శులు భరించాల్సి వస్తుంది. పంచాయతీల్లో జనాభాకనుగుణంగా నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి ఈ నిధులు నిలిచిపోయాయి. ఇప్పటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు మంజూర్ కాకపోవడంతో పంచాయతీలకు వచ్చే ఇంటి, కుళాయి, ఇంటి నిర్మాణం, వ్యాపార సముదాయాల పన్నులతో సమకూర్చుకొని పలు పంచాయతీలు కాలం వెళ్లదీయగా, చిన్న పంచాయతీలకైతే ఎలాంటి ఆదాయం ఉండదు. కేవలం ప్రభుత్వం నుంచి వచ్చే నిధులపై ఆధారపడి కిస్తులు, డీజిల్, విద్యుత్ బిల్లులు, వీధి దీపాలు, పారిశుధ్య పనులు, కార్మికుల వేతనాలు లాంటి ఆర్థిక వనరులు లేక కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీల్లో వివిధ కార్యక్రమాల నిర్వాహణకు కార్యదర్శులు తలకు మించిన భారంగా ఉండటంతో అవస్థలు ఎదుర్కొంటున్నారు. కార్యక్రమాల నిర్వాహణకు అప్పులపాలై ఇబ్బందులు పడుతున్నామని పలువురు పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు.

# పరిగిలో అర్ధరాత్రి దొంగల హల్ చల్

● టీచర్స్ కాలనిలో ఆరు ఇళ్లలో వరుస చోరీలు



పరిగి లో దొంగతనం చేసిన ఇంట్లో చెల్లచెరుగ వేసిన వస్తువులు



దొంగతనం జరిగిన ఘన స్థలం పరిశీలిస్తున్న పరిగి ఎస్సై సంతోష్ కుమార్

పరిగి మేజర్ న్యూస్ (జూన్ 30)ః పరిగి పట్టణంలో టీచర్స్ కాలనీలో ఆరు ఇళ్లల్లో శనివారం అర్ధరాత్రి ఇల్లు తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లనే టార్గెట్ గా చేస్తూ దొంగలు దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తుంది. వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పట్టణం లోని టీచర్స్ కాలనీలో ఆదివారం ఉదయం అర్ధరాత్రి చోరీ వెలుగులోకి వచ్చింది. కాలనీకి చెందిన బద్రునాయక్ ఇంట్లో (12.5) పన్నెండున్నరా తులాల బంగారు ఆభరణాలు, లక్ష.25 వేల నగదు, వెండి ఆభరణాలు చోరీ జరిగినట్లు ఇంటి యజమాని తెలిపాడు. అంతకు ముందు ఐదు ఇళ్లలో చోరీలు జరిగాయి. మంజునాథ్ ఇంట్లో రెండు మాసాల బంగారంతో పాటు రూ.4000 నగదు చోరీ జరిగింది. సంచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు నిర్వహించారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగి వేలి ముద్రల సేకరణా పనిలో పడ్డారు. కాలనీల్లో మొత్తం ఆరు ఇళ్లలో చోరీలు జరగడంతో కాలనీ ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. పోలీసుల నిఘా వైఫల్యం కంటికి కనబడుతుందని కాలనివాసులు వాపోతున్నారు.పోయిన నగదును , నగలను దొంగలను వెతికి పట్టుకోని ఇప్పించాలని బాదితులు కోరుతున్నారు. ఈ ఘటన పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 21 మంది విద్యార్థులు రాష్ట్ర క్రీడా పోటీలకు ఎంపిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 30)ః మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా నుంచి 21 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇందులో, 13 మంది బాలురు, 8 మంది బాలికలు న్నారు. తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ లో నాలుగో తరగతి ప్రవేశాల కోసం ఈ నెల 29న హకీం పేట స్పోర్ట్స్ స్కూల్ లో ఎంపిక పోటీలు జరిగిన విషయం తెలిసిందే. ఇందులో, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల నుండి ఎంపిక చేసిన అభ్యర్థులున్నారు. జిల్లా నుంచి ఎంపికైన 13 మంది బాలురు, 8 మంది బాలికలు జూలై 11న జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరు కానున్నారని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జి.వి.గోపాల్ రావు తెలిపారు.



మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి నాలుగో తరగతి ప్రవేశాల పోటీలకు ఎంపికైన విద్యార్థులు

## డిసిసి అధ్యక్షుడు టిఆర్ఆర్‌ను కలిసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



పరిగి మేజర్ న్యూస్ (జూన్ 30)ః వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డిని ఆదివారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. టిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన కాలే యాదయ్య ఇటీవల ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసినదే.

## ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

● ఎంపీడీవో నర్సిములు



ధారూర్, మేజర్ న్యూస్ (జూన్ 30)ః జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో నర్సిములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రజావాణి జూలై 1 నుండి ప్రారంభం అవుతుందన్నారు. ఈ యొక్క ప్రజావాణి నందు ప్రజలు ఏమైనా సమస్యలు ఉన్నచో లిఖిత పూర్వ దరఖాస్తులు తీసుకొని ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో ఇచ్చినట్లయితే సంబంధిత శాఖ అధికారులకు ఫార్వర్డ్ చేసి సమస్య పరిష్కారానికై చొరవ తీసుకుంటామని ఆయన తెలిపారు.

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ



పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి

ధారూర్, మేజర్ న్యూస్ (జూన్ 30)ః మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని రైతులందరూ సమావేశానికి హాజరై రైతు భరోసా పై నిర్వహించే అభి ప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలపాలం అన్నారు. ఈ సమావేశాన్ని జిల్లా సహకారాధికారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.కావున ప్రతి గ్రామం నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాన్ని తెలపాలన్నారు.

## నేడు తాండూరులో డివిజన్ స్థాయి ప్రజా వాణి కార్యక్రమం

● ఆర్డీవో శ్రీనివాస్ రావు వెల్లడి



ఆర్డీవో శ్రీనివాస్ రావు

తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 30)ః తాండూరు డివిజన్ స్థాయి ప్రజా వాణి కార్యక్రమం నేడు సోమవారం నాడు తాండూరు టౌన్ లో నీ ఆర్డీవో కార్యాలయంలో ఉంటుందని తాండూరు ఆర్డీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. డివిజన్ స్థాయి ప్రజా వాణి కార్యక్రమం ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ఈ సెగ్మెంట్‌లోనీ ప్రతి మండల కేంద్రములో కుడా ప్రజా వాణి కార్యక్రమం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం యదావిధిగా కొనసాగుతుంద అన్నారు. ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సాగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అని ఆర్డీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జడ్పీ ఛైర్‌పర్సన్ అనితారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 30): ఆదివారం మండలంలోని నాగారం, నందుపల్లి, మాన్సాన్‌పల్లి రామచంద్రగూడ, పెండ్యాల, ఉప్పుగడ్డ తండా, గంగారం, హర్షగూడ, మహేశ్వరగ్రామాల్లో కోటి ఏడు లక్షల జడ్పీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలను ఇంచార్జీ ఎంపీపీ సునితాఆంధ్యనాయక్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాను అభివృద్ధి పథంలో ముందు నడిపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో శైలజారెడ్డి, అధికారులు నాయకులు మల్లేష్ యాదవ్, రమేష్, నర్సింహ్మాయాదవ్, రాఘవేందర్‌రెడ్డి, యాదయ్య, విఠల్ , తదితరులు పాల్గొన్నారు.

## వి అస్థెటిక్స్ క్లినిక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వి అస్థిటిక్స్ క్లినిక్ ను ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేసి డాక్టర్ రామస్వామితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ ఈ హాస్పిటల్ దినదినాభివృాఎద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బిఆర్‌ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువత అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు వుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు అనిల్, పెద్ది మల్లేశం, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, విజయ హరీష్, ఇందిరా రెడ్డి, బిఆర్‌ఎస్ కుత్బుల్లాపూర్ సోషల్ మీడియా ఇంచార్జ్ కె. గౌతమ్, కె. విజయ్ కుమార్, డాక్టర్ విమల్, డాక్టర్ నిషిత సిద్ది రెడ్డి, కే. విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో టీడీపీ జెండా వందనాలు

### తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం రానుందన్న నాయకులు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ లో టీడీపీ కి పూర్వ వైభవం రానుందని తెలంగాణ రాష్ట్ర టీడీపీ నాయకులు బట్టి నరసింహులు పేర్కొన్నాడు. తెలంగాణ లో వివిధ ప్రాంతాల్లో టీడీపీ జెండా ఆవిష్కరిస్తూ జెండవందనం టీఎన్టీటీయుసి రాష్ట్ర నాయకులతో కలిసి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం షాద్ నగర్ పరిధిలోగల బూర్గుల గ్రామం లో టీడీపీ జెండవందనం నిర్వహించినట్టు టీఎన్టీటీయుసి రాష్ట్రఉపాధ్యక్షులు ఏబీఆర్ మోహన్ రావు పేర్కొన్నారు. తెలంగాణ లో టీడీపీ అధికారకం లోకి తేవడమే లక్ష్యం గా పనిచేస్తామన్నారు. కార్యక్రమం లో టీడీపీ నాయకులు అశోక్, చారి, టీఎన్టీటీయుసి రాష్ట్ర నాయకులు రత్నాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక వసతుల కల్పనకు కృషి : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక వసతుల కల్పనకు కృాఎషి చేస్తామని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 3 కాలనీ వాసులు, నాయకులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి కృాఎషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ఎల్లవుడూ కృాఎషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ 3, ఫేస్ 2 నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సింధూ రావ్ బొటిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయభేరి పార్క్ అయాతి కాలేజ్ సమీపంలో సింధు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సింధూర మ్యాచింగ్ సెంటర్ అండ్ బొటిక్ ను ఆదివారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేసి కుత్బుల్లాపూర్ మండల మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, జిహెచ్‌ఎంసి డివిజన్ల అధ్యక్షులు రుద్ర అశోక్, వుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో ఎంజా ఫర్నిచర్ గ్రాండ్ లాంచ్

## – అనుముల తిరుపతి రెడ్డి





డివ్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హైదరాబాద్లోని గచ్చిబౌలిలో ఎంజా ఫర్నీచర్ను ప్రారంభించారు. ఎంజా ఫర్నీచర్నును శ్రీమతి అనూషా ఠాకూర్ స్థాపించారు. , ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ స్థాయి ఫర్నిచర్ లైన్తో లగ్జరీ తక్కువ ధరలు బెస్ట్ క్వాలిటీ తెలిపారు అందుబాటులో ఉంటుంది అని పేర్కొన్నారు. నాలుగు అంతస్తుల్లో విస్తరించి ఉన్న అద్భుతమైన 12000 చదరవు అడుగుల షోరూమ్లో ఎంజా ఫర్నిచర్ అసమానమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది తెలిపారు. ఈ గ్రాండ్ ఓపెనింగ్ సందర్భంగా 100 మంది వినియోగదారులకు ఉచితంగా ఫర్నిచర్ ను డెలివరీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

# తన దృాష్టికి వచ్చే ప్రతి సమస్యకు పరిష్కారం : కోలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజలు తన దృాఎష్టికి వచ్చే ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎల్లవేళలా కృాఎషి చేస్తానని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక వసతులు కల్పించేందుకు కృాఎషి చేస్తానని కోలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం 12 డివిజన్ బాలాజీ హిల్స్ కు చెందిన కాలనీవాసులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి తమ కాలనీలో ఉన్న సమస్యల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ తమ కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృాఎష్టికి తీసుకురావాలని తెలియజేయడం జరిగింది. అధికారులతో మాట్లాడి ఎటువంటి సమస్యనైనా తక్షణమే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దశల వారిగా కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

● పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



కాలనీ వాసుల నుండి సమస్యలు తెలుసుకుంటున్న
చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 30) : దశల వారిగా కాలనీలోని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి ఇస్మాయిల్ ఖాన్ గూడలోని పలు కాలనీలలో స్థానిక కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్‌తో కలసి పర్యటించి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో అటు వ్యాదులు సోకకుండా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ చెత్త బండిలో వేయాలని సూచించారు. నవదుర్గ కాలనీ ఫేజ్ 1 పార్కులో మొక్కలు నాటి వాకింగ్ ట్రాక్, ఆట వస్తువులు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీకాంత్, గంగాధర్, భాస్కర్, రఘుపతి, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 30)ః వికారాబాద్ జిల్లా కేంద్రంలోని2006-2009 శ్రీ సరస్వతి విద్యాలయ డిగ్రీ కళాశాల వికారాబాద్ బ్యాచ్ కి సంబంధించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాడు జిల్లా కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.చాలా రోజుల తర్వాత కలుసుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు.ఒకరి గురించి ఒకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పించిన గురువులనుసన్మానించి గౌరవించారు.నాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.15 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. 2006 -2009, ఎవరికైనా ఆపద గాని ఏమైనా ఇబ్బంది అయినా అందరం కలిసికట్టుగా కలిసి వారిని ఆదుకోవడానికి కృషి చేద్దామని పలువురు సూచించారు. ఇంతమంది ఒకచోట చేరడం గొప్ప విషయమని అన్నారు. మన ఫ్రెండ్స్ లో ఎవరికి ఆపద వచ్చినా అందరూ కలిసిమెలిసిగా ఉండి వారిని ఆదుకోవడానికి ముందుకు వస్తామని పలువురు పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ కనకదుర్గ మేడం ను శాలువతో పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్య బుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు చైతన్య దేవ్ ఆంజనేయులు పాల్గొన్నారు.



విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

# ఘోర రోడ్డు ప్రమాదం

● గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ మహిళా మృతి

● వివరాలు వెల్లడించిన చన్‌గోముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి



ప్రమాదంలో నుజ్జు నుజ్జుఅయిన శరీరం.

పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 30)ః అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ మహిళ మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధిలోని రాకంచెర్ల గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... దోమ మండలం పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన వడ్డే లక్ష్మమ్మ (62)తన చెల్లెలు అయిన అంతమ్మ గ్రామం పీరంపల్లికి నడుచుకుంటూ వెళ్తుండగా మార్గమధ్యలో రాకంచెర్ల గ్రామ సమీపంలో ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. తల కాలు చెయ్యి శరీర భాగాలు నుజ్జు నుజ్జు కావడంతో అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రోడ్డుపైన వాహన రద్దీ పెరగడం వలన ద్విచక్ర వాహనదారులు కాలినడకన వెళ్లేవారు తగు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు తెలిపారు..

# కీసర బంగారు మైసమ్మ ఆలయ నూతన కమిటీ ఏర్పాటు

● అధ్యక్షుడుగా తుడుం యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా కుంటోల సత్యనారాయణ పూర్తి కమిటీ ఎన్నిక



కీసర,మేజర్ న్యూస్: కీసర శ్రీ బంగారు మైసమ్మ ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం కీసర గ్రామస్థులు మల్లన్న ఆలయం వద్ద బోనాల పండుగ నేపద్యంలో శ్రీ బంగారు మైసమ్మ ఆలయ నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. కాగా ఆలయ నూతన అధ్యక్షులుగా తుడుం యాదగిరి, ఉపాధ్యక్షులుగా శీలం శ్రీనివాస్, చినింగని భూపాల్, తుడుం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కుంటోల్ల సత్యనారాయణ, కోశాది కారిగా చినంగని బాల్ రాజ్, సంయుక్త కార్యదర్శిలుగా మొరుగు మహేష్, పూంద్రు శివరాజ్, కుంటొల్ల జనేయులు,పూంద్రు రాకేష్, మొరుగు నవీన్, కార్యవర్గ సభ్యులుగా కొత్తపేట మహేష్, పూ%శీ%ద్రు మల్లేష్, కుంటోల్ల శ్రీనివాస్, తుడుం రాజేష్, దానోల్ల రాంబాబు.

**ముఖ్యసలహా దారులుగా....**

మొరుగు రవీందర్, గని ఆనంద్ రావు, శీలం మల్లేష్, కర్రే గణేష్, పూంద్రు మల్లేష్, కుంటోల్ల బాల్ రాజ్, శీలం భాస్కర్, కుంటొల్ల రవిలను ఏకగ్రీవంగా నియమితులైనారు.

# విద్యార్థులకు చదువుతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం




విద్యార్థులకు సర్టిఫికేషన్‌లు అందజేశారు.

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 30): నేటి సమాజంలో విద్యార్థులకు చదువుతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని ఎస్సై రవిందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు టి యాధిష్‌లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాస్టర్ మైండ్స్ సోల్యుషన్స్‌లో కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికేషన్స్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు కూడా అభివృద్ధి చెందాలని విద్యార్థులకు సూచించారు. మరింత మంది విద్యార్థులకు కంప్యూలర్ శిక్షణ కల్పించి అనేక రంగాల్లో ప్రోత్సంహలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్స్ నిర్వహకులు కే సురేష్, మునావత్ దేవేందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగరంలో పలుచోట్ల భారీ వర్షం



హైదరాబాద్ నగరంలో గత కొన్ని రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ కూడా నగరంలోని పలు ప్రాంతాలు భారీ వర్షంతో తడిసి ముద్దయ్యాయి. జూబ్లీహిల్స్, కూకట్ పల్లి, బేగంపేట, కేపీహెచ్ బీ కాలనీ, దిల్ సుఖ్ నగర్, ప్రగతి నగర్, హైదర్ నగర్, బోయిన్ పల్లి, నిజాంపేట్, మైత్రీవనం, యూసఫ్ గూడ, పంజాగుట్ట, బోరబండ, ఉప్పల్, ఎల్బీనగర్, రామంతపూర్, హయత్ నగర్, తిరుమలగిరి, ఎల్బీనగర్, బొల్లారం, అమీర్ పేట, సికింద్రాబాద్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దాంతో లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, పలు చోట్ల రోడ్లపైకి నీరు చేరి ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగింది.

# బంగాళాఖాతంలో అల్పపీడనం.. తెలంగాణకు వర్ష సూచన

● ఉత్తర ఒడిశా తీరానికి సమీపంలో అల్పపీడనం

బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా తీరానికి సమీపంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో తెలంగాణలో పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ఈ మేరకు వాతావరణ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది.15 జిలాల్లో బలమైన గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని సూచించింది. కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మ హబూబ్ నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జి ల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్ లోనూ తేలికిపాటి వర్షాలు పడే అవకాశం ఉంది. ఇక రాష్ట్రంలో శుక్రవారం పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్లాయిలో అత్యధికంగా 6 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండలో 3.6, రాయికల్ మండలం అల్లీపూర్‌లో 3.1, హనుమకొండ జిల్లా నడికుడిలో 2.6, ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవ రంలో 2.2 సెంటీమీటర్ల వర్షం కురిసింది. రంగారెడ్డి, మంచిర్యాల, కరీం నగ ర్,కామారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి,వరంగల్,ఖమ్మం,మహబూబాబాద్ జిల్లాల్లోనూ చిరు జల్లులు పడ్డాయి.